క్లుప్తంగా

పేద యువతుల వివాహానికి ఆర్థిక సాయం



మాల్‌లో ఓ యువతికి ఆర్థిక సాయం అందజేస్తున్న శ్రీనివాస్ ముదిరాజ్

యాచారం: పేదలకు ఆర్థిక సాయం చేయడం ఎంతో తృప్తినిస్తుందని కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి బట్టు శ్రీనివాస్ ముదిరాజ్ పేర్కొన్నారు. మాల్ గ్రామంలో ఐదుగురు దళిత యువతుల వివాహాల కోసం రూ.10 వేల చొప్పున శనివారం రూ.50 వేలు అందజేశారు. ఆయన వెంట మాజీ వార్డు సభ్యుడు చిన్నోళ్ల జాంగీర్, వెంకటేశ్, ఈశ్వర్, యాదయ్య, రాములు, కృష్ణ పాల్గొన్నారు.

ఘనంగా జగదాంబ వేడుకలు



ఉత్సవాల్లో పాల్గొన్న మల్‌రెడ్డి అభిషేక్‌రెడ్డి

మంచాల: మండలంలోని బోడకొండలో జగదాంబమేరామ్మదేవి ఉత్సవాలు శనివారం ఘనంగా జరిగాయి. ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి తనయుడు అభిషేక్‌రెడ్డి శనివారం అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ధ్వజస్తంభ ఏర్పాటులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గిరిజనుల ఆరాధ్య దైవం మేరామ్మదేవి అన్నారు. బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతగానో కృషిచేస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంచాల పీఏసీఎస్ చైర్మన్ వెదిరె హన్మంత్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు గుండమోని జయమ్మ, ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ డైరెక్టర్ కొర్ర పాండు నాయక్, మండల నాయకులు రమాకాంత్‌రెడ్డి, ఎడ్మా నరేందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ కస్నా నాయక్, జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా ప్లేస్‌మెంట్ డే

మొయినాబాద్‌రూరల్: ఉద్యోగ అవకాశాలను విద్యార్థులు అందిపుచ్చుకున్నప్పుడే వారి తల్లిదండ్రులకు సంతోషం కలిగిస్తాయని విద్యావేత్త, ప్రపంచ ఆర్థికవేత్త డాక్టర్ వికాస్‌సింగ్ పేర్కొన్నారు. శుక్రవారం రాత్రి మున్సిపల్ పరిధిలోని ఎన్కెపల్లి రెవెన్యూ పరిధిలో జేబీఐఈటీ ఇంజనీరింగ్ విద్యా సంస్థలో ప్లేస్‌మెంట్ డే 2025ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఆ విద్యా సంస్థల కార్యదర్శి జే.వి.కృష్ణారావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సంబరాల్లో ముఖ్యఅతిథిగా డాక్టర్ వికాస్ పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. కార్యక్రమంలో కళాశాల ప్రతినిధులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఈదురుగాలులతో వర్షం



కొనాయపల్లి రోడ్డుపై విరిగిన చెట్టు

కేశంపేట: మండల పరిధిలోని సంతాపూర్, కొనాయపల్లి, కొత్తపేట గ్రామాల్లో శనివారం సాయంత్రం ఈదురు గాలులతో కూడిన వాన కురిసింది. దీంతో రోడ్లన్నీ జలమయం అయ్యాయి. పలుచోట్ల రహదారి పక్కన ఉన్న చెట్లు పడటంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ఈదురుగాలుల వానకు పంటలకు తీవ్ర నష్టం కలిగించినట్లు రైతులు వాపోయారు.

బీసీసేన మహిళా గ్రామ కమిటీ ఎన్నిక

షాద్‌నగర్‌రూరల్: ఫరూఖ్‌నగర్ మండల పరిధిలోని విఠ్యాల గ్రామంలో శనివారం జాతీయ బీసీసేన మండల మహిళా అధ్యక్షురాలు జక్కుల జలజ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. విఠ్యాల నూతన కమిటీ అధ్యక్షురాలిగా బోయ హంసకళ, ఉపాధ్యక్షురాలిగా కోళ్ల యాదమ్మ, ప్రధాన కార్యదర్శిరాలిగా లావణ్య, కార్యదర్శిరాలిగా అనిత, సహాయ కార్యదర్శిరాలిగా పద్మమ్మను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.



తుర్కయంజాల్: ముస్లింలకు శుభాకాంక్షలు తెలుపుతున్న ఎమ్మెల్యే రంగారెడ్డి, గడ్డిఅన్నారం మార్కెట్ కమిటీ చైర్మన్ మధుసూదన్‌రెడ్డి



ఆమనగల్లు: ముస్లింలకు శుభాకాంక్షలు తెలుపుతున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



యాచారం: నక్కర్తమేడిపల్లిలో శుభాకాంక్షలు చెప్పుకొంటున్న ముస్లింలు

త్యాగానికి ప్రతీక

త్యాగానికి ప్రతీక అయిన బక్రీద్ పర్వదినాన్ని ముస్లింలు భక్తిశ్రద్ధలతో జరుపుకొన్నారు. శనివారం ఉదయాన్నే ఈద్గాల వద్దకు వెళ్లి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం మసీదుల్లో నమాజ్‌లు పూర్తి చేసుకుని ఒకరినొకరు ఆప్యాయంగా ఆలింగనం చేసుకుంటూ శుభాకాంక్షలు చెప్పుకొన్నారు. మత పెద్దలు, మౌలాలు దైవ సందేశాన్ని వినిపించారు. ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని అల్లాహ్‌ను ప్రార్థించారు. అనంతరం ఇళ్లకు వెళ్లి కుటుంబ సభ్యులతో కలిసి సహపంక్తి భోజనాలు చేశారు.

– సాక్షి, నెట్‌వర్క్



కడ్తాల్: ముస్లింలకు శుభాకాంక్షలు చెబుతున్న నాయకులు



కడ్తాల్: ప్రార్థనలు నిర్వహిస్తున్న ముస్లింలు



ఆమనగల్లు: సందేశం ఇస్తున్న మత గురువు



మంచాల: ఆరుట్లలో బక్రీద్ కానుకలు అందజేస్తున్న కాంగ్రెస్ నాయకులు



మాడ్గుల: బ్రాహ్మణపల్లిలో బక్రీద్ వేడుకలు



అబ్దుల్లాపూర్: ఈద్గా వద్ద ముస్లింల ప్రార్థనలు



ఇబ్రహీంపట్నం: ఈద్గా వద్ద ప్రార్థనల కోసం వచ్చిన ముస్లింలు

ఉద్యమకారుడి కుటుంబానికి తోడ్పాటు

షాద్‌నగర్: తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుడి కుటుంబానికి షాద్‌నగర్ ఉద్యమకారుల సంక్షేమ సంఘం నాయకులు అండగా నిలిచారు. శనివారం పట్టణానికి చెందిన ఉద్యమకారుడు సందనవెల్లి మల్లేశ్ భార్య సువర్ణ ఆరోగ్యం క్షీణించిన విషయాన్ని తెలుసుకున్న సంక్షేమ సంఘం నాయకులు రూ.31 వేల నగదు అందించారు. కార్యక్రమంలో సంఘం చైర్మన్ వెంకట్‌రాంరెడ్డి, నాయకులు యాదయ్య, శ్రీనివాస్‌రెడ్డి, ప్రభాకర్, రవీందర్, సుధాకర్, రవికుమార్‌గౌడ్, అశోక్‌రెడ్డి, శేఖర్, మల్లేశ్, ఉమప్రసాద్ పాల్గొన్నారు.

రోడ్డుపై కుప్పల తిప్పలు

నందిగామ: మండల కేంద్రమైన నందిగామ నుంచి బైపాస్ రహదారికి వెళ్లే రోడ్డులో కంకర కుప్పలు వేసి సుమారు 15 రోజులైనా వాటిని సరిచేసే నాథుడే కరువయ్యారు. దీంతో ఆ మార్గంలో వెళ్లాలంటే వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. గతంలో నందిగామ నుంచి బైపాస్ వరకు బీటీ రోడ్డు మంజూరు కాగా కొంత వరకు సీసీ రోడ్డు వేశారు. మిగతా రోడ్డును బీటీ వేసేందుకు కాంట్రాక్టరు కంకర పోసి వదిలేయడంతో వాహనదారులకు ఇబ్బందులు తప్పడం లేదు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు, కాంట్రాక్టరు స్పందించి కంకర కుప్పలను సరిచేయాలని వాహనదారులు కోరుతున్నారు.

పరిసరాల పరిశుభ్రత ముఖ్యం

బడంగ్‌పేట్: తడి–పొడి చెత్తను వేరు చేయాలని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ పి.వసంత సూచించారు. ఇళ్ల ముందుకు వస్తున్న ఆటోల్లో మాత్రమే చెత్తను వేసి స్వచ్ఛ సర్వేక్షన్‌కు సహకరించాలని ఆమె కోరారు. 100 రోజుల ప్రణాళికలో భాగంగా శనివారం తడి, పొడి చెత్తపై అల్మాస్‌గూడలోని కాలనీవాసులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. నిత్యం మనం శుభ్రంగా ఉండటం ఎంత ముఖ్యమో అలాగే చుట్టూ పరిసరాలను అంతే శుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. వ్యర్థాలను కవర్లలో కట్టి విసిరి పారేయకూడదన్నారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉండకపోతే అనారోగ్యాల పాలు అవుతారని గుర్తుచేశారు. అనంతరం చెత్త బుట్టలను పంపిణీ చేశారు.

మో‘డల్’ హౌస్!

- ఐదు నెలలు గడుస్తున్నా అసంపూర్తిగానే ఇందిరమ్మ నమూనా ఇల్లు
- అధికారుల అలసత్వంపై లబ్ధిదారుల ఆందోళన



కడ్తాల్‌లో అసంపూర్తిగా ఇందిరమ్మ మోడల్ హౌస్ నిర్మాణం

కడ్తాల్: మండల కేంద్రంలో నెలలు గడుస్తున్న ఇందిరమ్మ మోడల్ హౌస్ నిర్మాణం పూర్తి కాలేదు. కడ్తాల్‌లోని రైతు వేదిక కార్యాలయం సమీపంలో జనవరి 8న ఈ పనులు ప్రారంభించారు. ఐదు నెలలు కావస్తున్నా భవనం అసంపూర్తిగానే దర్శనమిస్తోంది. బేస్మెంట్ నిర్మించడంతో పాటు, గోడలు నిర్మించి, స్లాబ్ వేశారు. ఇంతవరకూ బాగానే ఉన్నా ఆతర్వాత పనులన్నీ అసంపూర్తిగా మిగిలిపోయాయి. గోడలకు ప్లాస్టరింగ్‌తో పాటు, ఇంట్లో ఫ్లోరింగ్, బాత్రూం, లెట్రిన్ నిర్మాణం, కిటికీలు, తలుపులు తదితర పనులు నేటికీ పూర్తికాలేదు. ఇందిరమ్మ మోడల్ గ్రామం కొండ్రిగానిబోడ్‌తండాతో పాటు, మండల వ్యాప్తంగా సుమారు 300 వరకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరయ్యాయి. వీటిలో చాలా మంది లబ్ధిదారులు ముగ్గుపోసి నిర్మాణాలు ప్రారంభించారు. ఈ తరుణంలో ఇందిరమ్మ నమూనా భవన నిర్మాణం తూతూ మంత్రంగా సాగడం పట్ల పలువురు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పథకం అమలులో అధికారులు అలసత్వం తగదని పేర్కొంటున్నారు. మోడల్ హౌస్ నిర్మాణం పూర్తి అయితే ఈ భవనాన్ని అనుకరిస్తూ మిగిలిన ఇళ్లను నిర్మించే అవకాశం ఉందని పేర్కొంటున్నారు. సంబంధిత అధికారులు ఇప్పటికైనా పనులను వేగవంతం చేయాలని కోరుతున్నారు.

పేదలకు వరం ‘ఇందిరమ్మ’



చరికొండలో ఇందిరమ్మ లబ్ధిదారులకు ప్రొసీడింగ్ అందజేస్తున్న కాంగ్రెస్ నాయకులు



ఆరుట్లలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పనులను ప్రారంభిస్తున్న నాయకులు

- కాంగ్రెస్ నాయకులు
- పలు గ్రామాల్లో ఇళ్ల నిర్మాణ పనుల ప్రారంభం

మంచాల: ఇందిరమ్మ పథకం పేదలకు వరమని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మంచాల పీఏసీఎస్ చైర్మన్ హన్మంత్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు కొంగర విష్ణువర్ధన్‌రెడ్డి అన్నారు. శనివారం ఆరుట్లలో ఇళ్ల నిర్మాణ పనులను ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. పేదవాళ్ల సొంతింటి కలను నెరవేర్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. స్థానిక ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి సహకారంతో అర్హులైన పేదలందరికీ ఇళ్లు మంజూరయ్యేలా చూస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎల్లేశ్, మాజీ సర్పంచ్‌లు పండరీనాథ్, యాదయ్య, మాజీ ఎంపీటీసీ సభ్యులు సత్తయ్య, శ్రీకాంత్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు చెరుకు నర్సింహ, కృష్ణ, బుగ్గరాములు, భౌరమ్మ, లక్ష్మణ్, యాదమ్మ, బాబు పాల్గొన్నారు.

అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు

కడ్తాల్: అర్హులైన ప్రతిఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్లను అందించడమే ప్రభుత్వ లక్ష్యమని, చరికొండ మాజీ ఎంపీటీసీ అద్దాల రాములుగౌడ్ అన్నారు. గ్రామంలో లబ్ధిదారులకు మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను స్థానిక నాయకులతో కలిసి శనివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లను నిర్మించి ఇవ్వడమే లక్ష్యంగా పనిచేస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు మహేందర్‌గౌడ్, హరిచంద్ర, కర్ణాకర్, జంగయ్య, జగన్, చంద్రయ్య తదితరులు ఉన్నారు.

కాంగ్రెస్‌తోనే పేదలకు న్యాయం

ఆమనగల్లు: మున్సిపల్ పరిధిలోని విఠాయిపల్లిలో శనివారం కాంగ్రెస్ నాయకులు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పాలనలో పేద ప్రజలందరికీ న్యాయం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు పర్వతాలు, రవీందర్, గాంస్యానాయక్, శ్రీనివాస్‌రెడ్డి, రాగ్యానాయక్, పర్వతాలు, వెంకటేశ్వర్‌రెడ్డి, తిరుమలేశ్, జంగయ్య, రాజేశ్, కీమానాయక్, శారద తదితరులు పాల్గొన్నారు.



విఠాయిపల్లిలో ఇందిరమ్మ ఇంటి నిర్మాణం ప్రారంభిస్తున్న కాంగ్రెస్ నాయకులు

కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం

ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



అంగన్‌వాడీ భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే శంకర్

కేశంపేట: కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. మండల పరిధిలోని పాపిరెడ్డిగూడలో జెడ్పీ, ఎఫ్‌డీఎఫ్ నిధులు రూ.15 లక్షలతో నిర్మించిన అంగన్‌వాడీ భవనాన్ని ఆయన శనివారం ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేస్తుందన్నారు. అంగన్‌వాడీ భవనంలో ఎలాంటి మౌలిక అవసరాలు ఉన్నా వెంటనే వాటిని ఏర్పాటు చేస్తానన్నారు. అనంతరం జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలను ప్రారంభించారు. యువత చెడు వ్యాసనాలకు దూరంగా ఉండాలన్నారు. క్రీడాల్లో జాతీయ స్థాయిలో పాల్గొని గ్రామానికి మంచి పేరు తీసుకు రావాలన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ మాజీ సభ్యురాలు తాండ్ర విశాల శ్రావణ్‌రెడ్డి, నాయకులు వీరేష్, జగదీశ్వర్, శివయ్య, సుందరయ్య, నారాయణ, రాణి, భాస్కర్, కరుణాకర్, ఐసీడీఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ వైర్లు తొలగించండి

ఇళ్లపై నుంచి విద్యుత్ వైర్లను తొలగించాలని ఎమ్మెల్యే శంకర్‌కు గ్రామస్తులు వినతిపత్రం అందజేశారు. అధికారులు, నాయకులకు ఎన్నిసార్లు మొర పెట్టుకున్నా పట్టించుకోలేదని ఆరోపించారు.

వికసిత్ భారత్ లక్ష్యంగా పనిచేద్దాం

షాద్‌నగర్‌రూరల్: వికసిత్ భారత్ లక్ష్యంగా పని చేద్దామని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు శ్రీవర్ధన్‌రెడ్డి సూచించారు. శనివారం పట్టణంలోని ఏబీ కాంప్లెక్స్‌లో బీజేపీ పట్టణ అధ్యక్షుడు హరిభూషణ్‌పటేల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ప్రధానమంత్రి నరేంద్రమోదీ 11 ఏళ్ల పాలనలో నిరుపేదల అభ్యున్నతి కోసం అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేశారన్నారు. సబ్‌కా సాత్ సబ్‌కా వికాస్ సబ్‌కా విశ్వాస్ లక్ష్యంతో పనిచేస్తూ అనేక ఏళ్లుగా పరిష్కారం కాని సమస్యలకు మార్గం చూపుతున్నారన్నారు. కశ్మీర్ సంపూర్ణంగా భారత్‌లో విలీనం, ఆర్టికల్ 370 రద్దు చేయాలని ఉద్యమాన్ని ప్రారంభించిన జనసంఘ్ అధ్యక్షుడు శ్యామ్‌ప్రకాశ్ ముఖర్జీ బలిదాన్ దివస్(జూన్23)న ప్రతి పోలింగ్ బూత్‌లో నిర్వహించాలని చెప్పారు. సమావేశంలో బీజేవైఎం రాష్ట్ర కార్యదర్శి అశోక్, నేతలు మురళి, వెంకటేష్, రాము, సత్యనారాయణ, నర్సింలు, శ్రీహరిగౌడ్, శ్యాంసుందర్, విఠల్, రామకృష్ణగౌడ్ పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ రాష్ట్రాన్ని దోచుకుంది

- కాంగ్రెస్ నేతల మండిపాటు
- అవినీతిపరులను ప్రభుత్వం వదలదని వెల్లడి



కడ్తాల్: మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

కడ్తాల్: పదేళ్ల బీఆర్‌ఎస్ పాలనలో ప్రాజెక్టుల పేరుతో తెలంగాణను లూటీ చేశారని డీసీసీ అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి బీక్యానాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నర్సింహ ఆరోపించారు. శనివారం కడ్తాల్‌లో వారు మాట్లాడుతూ.. రాష్ట్ర సంపదను కొల్లగొట్టిన అవినీతి పరులను, కాంగ్రెస్ ప్రభుత్వం ఉపేక్షించబోదన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతి అక్రమలపై కమిషన్ నోటీసులు ఇస్తేనే మాజీ సీఎం, బీఆర్‌ఎస్ నాయకులు తట్టుకోలేకపోతున్నారని ఎద్దేవా చేశారు. నోటీసులు అందుకున్న వారు కమిషన్ ముందు హాజరైతే ప్రజలకు వాస్తవాలు తెలుస్తాయని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 17 నెలల కాలంలోనే, అనేక అభివృద్ధి సంక్షేమ, కార్యక్రమాలను కొనసాగిస్తోందని తెలిపారు. ఇది తట్టుకోలేక బీఆర్‌ఎస్ నాయకులు విష ప్రచారాలు చేస్తున్నారని మండిపడ్డారు. సమావేశంలో మాజీ ఉప సర్పంచ్ జగన్ తదితరులు ఉన్నారు.

విత్తనాల కొనుగోలులో జాగ్రత్త



యాచారంలో లైసెన్స్‌డ్ దుకాణాల్లో తనిఖీలు చేస్తున్న మండల వ్యవసాయాధికారి రవినాథ్

- మండల వ్యవసాయ అధికారి రవినాథ్
- పలు దుకాణాల్లో తనిఖీలు

యాచారం: వానాకాలం సీజన్‌లో విత్తనాల కొనుగోలులో రైతులు జాగ్రత్తగా ఉండాలని మండల వ్యవసాయాధికారి రవినాథ్ సూచించారు. మండల పరిధిలోని మాల్, యాచారం కేంద్రాల్లో లైసెన్స్‌డ్ విత్తనాల విక్రయ దుకాణాల్లో శనివారం ఆయన తనిఖీలు చేశారు. ఏయే రకాల విత్తనాలు ఉన్నాయి. ఎంత ధరకు విక్రయిస్తున్నారు..? స్టాక్ బోర్డులు ఏర్పాటు చేశారా..? రశీదులు ఇస్తున్నారా..? తదితర అంశాలను పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ.. లైసెన్స్‌డ్ డీలర్ల వద్దే విత్తనాలు, ఎరువులు కొనుగోలు చేయాలని సూచించారు. అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు తప్పవని యజమానులను హెచ్చరించారు.

‘అధికారంలో ఉన్నప్పుడు గుర్తుకు రాలేదు’

మొయినాబాద్: బీఆర్‌ఎస్ అధికారంలో ఉన్నప్పుడు ఎనికేపల్లి భూములు సాగుచేస్తున్న రైతులకు పట్టాలెందుకు ఇవ్వలేదని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కీసరి సంజీవరెడ్డి ప్రశ్నించారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. మాజీ మంత్రి సబితారెడ్డికి అధికారంలో ఉన్నప్పుడు రైతులు ఎందుకు గుర్తుకు రాలేదన్నారు. ఎనికేపల్లిలోని సర్వే నంబర్ 180లో ఉన్న వంద ఎకరాల భూమిని డెబ్బై ఏళ్ల నుంచి సాగుచేసుకుంటున్న రైతులకు మూడుసార్లు మంత్రిగా పనిచేసిన సబితారెడ్డి అప్పట్లోనే పట్టాలు ఇచ్చి ఉంటే ఇప్పుడు ఇలాంటి పరిస్థితి వచ్చేది కాదన్నారు. బీఆర్‌ఎస్ చేసే రాజకీయ డ్రామాలను ప్రజలు నమ్మడానికి సిద్ధంగా లేరన్నారు.

ఘనంగా అయ్యప్పస్వామి ఊరేగింపు



ఊరేగింపులో పాల్గొన్న భక్తులు

శంకర్‌పల్లి: పట్టణంలోని అయ్యప్పస్వామి దేవాలయంలో రెండు నుంచి వార్షికోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. శనివారం హనుమాన్ దేవాలయం నుంచి అయ్యప్పస్వామి ఆలయం వరకు ఊరేగింపు వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పట్టణం నుంచే కాకుండా చుట్టుపక్కల నుంచి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. తీర్థప్రసాదాలు స్వీకంచారు. ఊరేగింపులో ఆలయ కమిటీ సభ్యులు మోహన్, ప్రవీణ్‌కుమార్, శ్రీనివాస్, పాండురంగారెడ్డి, జంగయ్య పాల్గొన్నారు.